నెల్లికుదురు: పీహెచ్‌సీ వద్ద వైద్యురాలి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు, వైద్య సిబ్బంది

గూడూరు: ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

గార్ల: నిరసన వ్యక్తం చేస్తున్న వైద్య సిబ్బంది

నిందితులను కఠినంగా శిక్షించాలి

- వైద్యులకు రక్షణ కల్పించాలి
- జిల్లా వ్యాప్తంగా నిలిచిపోయిన ఓపీ, వైద్యసేవలు
- ప్లకార్డ్స్‌తో రహదారులపై నిరసన తెలిపిన వైద్యసిబ్బంది

మహబూబాబాద్ రూరల్/గార్ల / నెల్లికుదురు/ తొర్రూరు/ గూడూరు/ కొత్తగూడ/ దంతాలపల్లి, ఆగస్టు 17: పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్‌కతాలో వైద్యురాలిపై లైంగిక దాడి, హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని శనివారం వైద్య సిబ్బంది నిరసన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖాల్లో ఓపీ సేవలను నిలిపివేసి, నల్లబ్యాడ్జిలు ధరించి, ప్లకార్డులతో రహదారులపై నిరసన కార్యక్రమాలు చేపట్టారు. మహబూబాబాద్‌లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇందిరాగాంధీ సెంటర్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు జిల్లా ప్రభుత్వ దవాఖాన వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సులు కలిసి ప్లకార్డ్స్‌తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు తగిన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైద్యులు ప్రమోద్‌రెడ్డి, వెంకట్రాములు, వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు. నెల్లికుదురు పీహెచ్‌సీలో జూనియర్ డాక్టర్ చిరంజీవి వైద్యురాలు మౌమిత మృతికి సంతాపం తెలిపి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. నిందితులను ఉరి తీయాలని డిమాండ్ చేశారు. వైద్యురాలిపై లైంగిక దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తొర్రూరు ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్, ప్రభుత్వ, ఏరియా దవాఖాన సిబ్బంది మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ప్రైవేటు వైద్యులు ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ, ఏరియా దవాఖాన వైద్యులు అంబేద్కర్ విగ్రహం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వైద్య విద్యార్థిని హత్యపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించి దుండగులను కఠినంగా శిక్షించాలని పీడీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహారావు అన్నారు. శనివారం మహబూబాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గూడూరు మండల కేంద్రం, అయోధ్యపురం, తీగలవేణి, కొత్తగూడ, గంగారం, కొమట్లగూడెం, కంబాలపల్లి, కురవి పీహెచ్‌సీ వైద్యులు, అధికారులు, పారామెడికల్ సిబ్బంది, ఆశ వర్కర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి దోషులను కఠినంగా శిక్షించాలని నినదించారు. బయ్యారం మండలం గంధంపల్లిలో వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. నిందితులను శిక్షించాలి న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ నాయకులు శ్రీశైలం డిమాండ్ చేశారు.

తొర్రూరు: అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న వైద్యులు

పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

- ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు
- జిల్లాలో ఘనంగా సర్వాయి పాపన్న జయంత్యుత్సవాలు

మరిపెడ: పాపన్న చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గోపా జిల్లా నాయకులు

కురవి, ఆగస్టు 17: సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వేడుకలు శనివారం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రాల్లో గౌడ కులస్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, సంఘాల నిర్వాహకులు పాపన్న విగ్రహాలు, ఫ్లెక్సీలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కురవిలో గోపా మండల అధ్యక్షుడు బాలగారి నవీన్‌గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్, నాయకులు తాళ్లపల్లి రమేశ్, చీకటి శ్రీనివాసులు, చిత్తనూరు శ్రీనివాస్ హాజరై పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన వీరుడని, అలాంటి పాపన్న గౌడ్ చరిత్రను వివరిస్తూ జయంతి కార్యక్రమాలు నిర్వహించి, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ప్రతి మండల కేంద్రంలో పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో గోరు రాజన్న, కత్తి వీరన్న, బండారి రమేశ్, గోరు వీరయ్య, బాలగాని శ్రీనివాస్ గౌడ్, భరతపురపు వీరన్న పాల్గొన్నారు.

కురవి: సర్వాయి పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గౌడ కులస్తులు

బహుజనుల సంక్షేమం కోసం పోరాటం

చిన్నగూడూరు: బహుజనుల సంక్షేమం కోసమే సర్వాయి పాపన్న వీరోచిత పోరాటం చేసి రాజ్యాధికారం చేపట్టారని గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోషియేషన్ (గోపా) జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని దాశరథి సెంటర్‌లో గోపా మండల కమిటీ ఆధ్వర్యంలో పాపన్న జయంతి వేడుకలు నిర్వహించారు. జిల్లా, డివిజన్ కమిటీ బాధ్యులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గోపా రాష్ట్ర కమిటీ సభ్యులు చీకటి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేశ్, ఉపాధ్యక్షుడు కొమిరెల్లి, జిల్లా నాయకుడు వెంకన్న, మండల అధ్యక్షుడు గాడిపల్లి శ్రీనివాస్, కార్యదర్శి, శ్రీపాల్, గీతా కార్మిక సంఘం నాయకులు ఉన్నారు.

మరిపెడలో ఘనంగా వేడుకలు

మరిపెడ: మున్సిపల్ కేంద్రంలో గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాపన్న చిత్రపటాన్ని టాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసి జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న నామకరణం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా, డివిజన్ నాయకులు చిత్తనూరి శ్రీను, శ్రీనివాస్, రమేశ్, అంబరీష, మహేశ్, రవి, వేణు ఉన్నారు.

ట్రాఫిక్ ఎస్సైగా నాగేశ్వరరావు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 17: మహబూబాబాద్ పట్టణ ట్రాఫిక్ ఎస్సైగా నాగేశ్వరరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్సీ సుధీర్‌రాంనాథ్ కేకన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **ఖమ్మం బ్రాంచ్-1** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **బానోతు అనూష**, W/o : **సుందర్**, **వయస్సు** : 37 సం॥లు, **వృత్తి** : వ్యవసాయం, **నివాసం** : ఇ.నెం. 4-1/28T బాల్యతండ, వీరారం, మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు వార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : గ్రామపంచాయితి బాల్యతండ, (రెవిన్యూ వీరారం), మండలం, మండల పరిషత్తు మరిపెడ, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్ జిల్లా రిజిష్టారు వరంగల్, మహబూబాబాద్ సబ్ రిజిష్టార్ వారి పరిధిలో గల బాల్యతండ గ్రామ పంచాయితి పరిధిలో గల ఇ.నెం. 4-1/28T (అసిస్‌మెంట్ నెం. 1019) సంబంధించిన ఆర్‌సీసీ కప్పు గల గృహ విస్తీర్ణం. 726.00 చ॥ఫీట్లు మరియు దానికి సంబంధించిన మింజుమలే ఖాళీ స్థల విస్తీర్ణం. 242.66 చ॥గ॥లు, సమము 202.91 చ॥మీ॥లు, **డాక్యుమెంట్ నెం. 3012/2024** గల ఆస్తికి సరిహద్దులు : **తూర్పు**: 20 ఫీట్ల వెడల్పు రోడ్డు, **పడమర** : బానోతు అమృ గారి గృహము, **ఉత్తరం** : బానోతు వాచ్య గారి గృహము, **దక్షిణం** : బానోతు రవి గారి స్థలం.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 17: కార్మికవర్గంపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు మానుకొని వెంటనే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్దన్ అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో బొగ్గుగనుల వేలాన్ని నిలిపివేసి సింగరేణి బొగ్గు నిక్షేపాలను రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలన్నారు. బడా కంపెనీలకు కొమ్ము కాయకుండా పేద వర్గాలకు లబ్ధి చేయాలన్నారు. సమావేశంలో కోటేశ్, హెచ్ లింగ్యా, జబ్బార్, లక్ష్మయ్య, కృష్ణ, లచ్చిరాం పాల్గొన్నారు.

మహిళకు ఆర్థిక సాయం

గార్ల, ఆగస్టు 17: మండలంలోని శేరిపురానికి చెందిన జాటోత్ దశ్లికి పక్షవాతం రావడంతో నడవలేని స్థితిలో ఉన్నారు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన భూక్యా బాలు శనివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ. 5,016 ఆర్థిక సాయం చేశాడు. ఈ సందర్భంగా బాలును గ్రామస్తులు అభినందించారు. నరేశ్, రవి, పూల్ సింగ్, రమేశ్ పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, జిల్లా అటవీశాఖ అధికారులు

పోడు పట్టాల పంపిణీకి పటిష్ట కార్యాచరణ

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 17: అర్హులైన రైతులకు పోడు పట్టాలు అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. శనివారం హైదరాబాద్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసిరి సీతక్కతో కలిసి పోడు భూములపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలోని అటవీ భూముల విస్తీర్ణం, ఆర్‌వోఎఫ్‌ఆర్ చట్టం, జారీ చేసిన పోడు భూముల పట్టాలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వీసీలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా ఫారెస్ట్ అధికారి విశాల్, అధికారులు పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలి

శ్రీనివాస్

డోర్నకల్, ఆగస్టు 17: అర్హులైన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తామని చెప్పిన సీఎం అలా చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడన్నారు. 40శాతం రైతులకు కూడా రుణమాఫీ చేయలేదని, బ్యాంకులు, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. డోర్నకల్ మండలంలో ఇంకా చాలా మంది రైతులకు రుణమాఫీ కాలేదని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల్లో ఏ ఒక్క పథకం కూడా సరిగా ప్రజలకు అందించలేదన్నారు. ఇప్పటికైనా గ్రామ స్థాయిలో బ్యాంకు, వ్యవసాయ అధికారులతో సర్వే చేసి అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలని, లేకుంటే మండల రైతులతో కలిసి ఉద్యమిస్తామన్నారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

తొర్రూరు, ఆగస్టు 17: రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శనివారం యూనియన్ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరిగిన ధరలకనుగుణంగా కార్మిక వర్గానికి కనీస వేతనం చెల్లిస్తేనే అప్పల నుంచి బయట పడతారని అన్నారు. యూనియన్ కోశాధికారి అర్వపల్లి వెంకన్న, రామస్వామి, కుమార్, నరసింహ, మహేందర్, శేఖర్, సరోజన, విజయ తదితరులు పాల్గొన్నారు.

రామన్నగూడెంలో ఇసుక డంపు స్వాధీనం

స్వాధీనం చేసుకున్న ఇసుక డంపు వద్ద తహసీల్దార్ రాజు, ఎస్సై రమేశ్‌బాబు

నెల్లికుదురు, ఆగస్టు 17: మండలంలోని రామన్నగూడెం గ్రామంలో నిల్వ ఉంచిన 12 ట్రాక్టర్ల ఇసుక డంపును స్వాధీనం చేసుకున్నట్లు తహసీల్దార్ రాము శనివారం తెలిపారు. రామన్నగూడెంలో నెల్లికుదురు ఎస్సై సీహెచ్ రమేశ్ బాబుతో కలిసి తనిఖీలు చేశఋూమని, సుమారుగా 12 ట్రాక్టర్ల ఇసుకను డంపు చేసి ఉంచారన్నారు. డంపు సోదాల నివేదికను ఉన్నత అధికారులకు పంపించి, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎంతటి వారైనా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే రెవెన్యూ, పోలీసుల దృష్టికి తీసుకురావాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఆకేరువాగు ఇసుకను తరలిస్తే ట్రాక్టర్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన ఉండాలి

సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్సై సీహెచ్ రమేశ్‌బాబు అన్నారు. మండలంలోని రామన్నగూడెంలో శనివారం సైబర్ నేరాలు, నూతన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. చిన్న చిన్న తగాదాల్లోకి వెళ్లి కేసులపాలై ఇబ్బందులు పడొద్దని సూచించారు. సెల్‌ఫోన్‌లకు వచ్చే అనవసరపు లింక్‌లపై క్లిక్ చేసి మీ బ్యాంకు ఖాతాల్లో డబ్బులను పోగొట్టుకోవద్దని తెలిపారు. నిషేధిత వ్యాపారాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా పోలీసు మహిళా సిబ్బంది ఎస్సై సీహెచ్ రమేశ్ బాబుకు రాఖీ కట్టి స్వీట్లు తినిపించారు.


కుమ్మరికుంట్లలో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న రెడ్యానాయక్

బాధిత కుటుంబాలకు రెడ్యానాయక్ పరామర్శ

దంతాలపల్లి, ఆగస్టు 17: మండలంలోని కుమ్మరికుంట్ల, రేపోణి, లక్ష్మీపరం గ్రామాల్లో బాధిత కుటుంబాలను శనివారం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పరామర్శించారు. కుమ్మరికుంట్లలో అనారోగ్యంతో మృతి చెందిన కొలనుపాక ముత్యాలమ్మ, లక్ష్మీపురంలో దొరపెల్లి పెట్టయ్య కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. రేపోణికి చెందిన కొంపెల్లి రాములు, కుమ్మరి కుంట్లకు చెందిన భైరి సుధాకర్ అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి రాగా, వారిని రెడ్యానాయక్ పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు వొలాద్రి మల్లారెడ్డి, తండ రాములు, దుబ్బాకుల వెంకన్న, రామ్మూర్తి, వెంకన్న, వీరస్వామి, రాంనర్సయ్య, వెంకట్‌రెడ్డి, వెంకన్న, రాము, మల్లయ్య, సుధాకర్, శ్రీను ఉన్నారు.

నేడు సేవాలాల్ సేన జిల్లా సదస్సు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 17: పట్టణంలోని పేరాల కట్టయ్య ఫంక్షన్ హాల్‌లో నేడు సేవాలాల్ సేన జిల్లా సదస్సు కార్యక్రమం నిర్వహించనున్నట్లు సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్ ధరావత్ వెంకన్ననాయక్ ప్రకటనలో తెలిపారు. సదస్సు సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవ నాయక్ పాల్గొంటారని, జిల్లాలోని మండలాల నుంచి అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

మాత్రల పంపిణీ పకడ్బందీగా నిర్వహించాలి

బయ్యారం, ఆగస్టు 17 : పైలేరియా (బోద) వ్యాధి నివారణ కోసం చేపట్టిన మాత్రల పంపిణీ కార్యక్రాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ శిరీష అన్నారు. శనివారం బయ్యారం, గంధంపల్లి గ్రామాల్లో మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. పలువురి ఇండ్లకు వెళ్లి వైద్య సిబ్బంది ఇచ్చిన మాత్రలను పరిశీలించి, తీసుకున్న వారి వివరాలు సేకరించారు. బోదకాల నివారణ కార్యక్రమాలను వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చేయొద్దని, ఈ నెల 25 వరకు నూరు శాతం మాత్రల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్‌సీవీబీడీసీ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సుధీర్ రెడ్డి, వైద్యాధికారి సాగర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

నెల్లికుదురు, ఆగస్టు 17: వయనాడ్ వరద బాధితల కోసం సీపీఐ నెల్లికుదురు మండలశాఖ ఆధ్వర్యంలో శనివారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి బైస స్వామి మాట్లాడుతూ పార్టీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి డబ్బులను వదర బాధితుల నిధికి పంపించనున్నట్లు తెలిపారు. నాయకులు వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, చిర్ర వెంకన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.

యువకుడిపై కేసు నమోదు

నర్సింహులపేట, ఆగస్టు 17: యువకుడిపై వేధింపుల కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం సురేశ్ శనివారం తెలిపారు. మండలంలోని ఓ తండాకు చెందిన బాలిక ఫోన్ నంబర్‌ను ఖమ్మంకు చెందిన ఓ యువకుడు తీసుకొని వేధింపులకు గురి చేస్తుండడంతో మనస్తాపం చెందిన బాలిక కలుపు మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అక్కడ సైతం అసభ్యంగా ప్రవర్తించడంతో తల్లిదండ్రుల ఫిర్యాదుతో యువకుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పెద్దమ్మతల్లికి ఘనంగా బోనాలు

దంతాలపల్లి, ఆగస్టు 17: మండల కేంద్రంలో ముదిరాజ్‌ల సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో పెద్దమ్మతల్లి, పోతురాజు విగ్రహాలను ప్రతిష్ఠించారు. శనివారం గ్రామస్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. ప్రతి ఇంటి నుంచి బోనంతో డప్పు చప్పుల మధ్య ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా సుధాకర్

సుధాకర్

దంతాలపల్లి, ఆగస్టు 17: దంతాలపల్లి- సూరారపేటకు ఆటోలు నడిపే ఆటో యూనియన్ నూతన కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిరగాని సుధాకర్, ప్రధానకార్యదర్శిగా వీరగాని మల్లేశ్, గౌరవ అధ్యక్షుడిగా ఎస్‌కే చాంద్, ఉపాధ్యక్షులుగా సురేశ్, అరుణ్, కార్యదర్శిగా జలంగం గణేశ్, సభ్యులను ఎన్నుకున్నారు.

గ్రంథాలయం కోసం రూ.20వేల వితరణ

మరిపెడ, ఆగస్టు 17: మండలంలోని చిల్లంచర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు కోసం పూర్వ విద్యార్థి బద్ది గణేశ్ శనివారం రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హైకోర్టు అడ్వకేట్ విప్లవ్‌కుమార్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సేవాగుణం అలవర్చుకోవాలన్నారు. డిజిటల్ యుగంలో కూడా పుస్తక పఠనం తప్పనిసరిగా మారిందని, గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలన్నారు. విజయ్, హెచ్‌ఎం మంద జయ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ మోటర్ల ట్రయల్ రన్ పూర్తి

కురవి, ఆగస్టు 17: మండలంలోని స్టేషన్ గుండ్రాతిమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ మోటర్లు చిన్న చిన్న మరమ్మతులు పూర్తిచేసుకొని శనివారం ట్రయల్‌రన్ పూర్తిచేసినట్లు రైతులు గుగులోత్ నగేశ్, బానోత్ వీరన్న తెలిపారు. నీటి పారకం కావాల్సిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అధికారులను సంప్రదించాలన్నారు.

ఉపేంద్రయానికి జాతీయ పురస్కారం

ఉపేంద్రయాని

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 17: మహబూబాబాద్ పట్టణానికి చెందిన ఉపేంద్రయానికి ఆర్టిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఫొటోగ్రఫీలో జాతీయస్థాయి పురస్కారం లభించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉపేంద్రయాని స్నేహితులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

మూడు విద్యుత్ మోటర్లు చోరీ

డోర్నకల్, ఆగస్టు 17: చాప్లతండాకు చెందిన ముగ్గురు రైతుల విద్యుత్ మోటర్లను శుక్రవారం రాత్రి చోరీ చేశారు. బాధితుల కథనం ప్రకారం.. చాప్ల తండాకు చెందిన ధరావత్ రత్న, భూక్యా భద్రు, భూక్యా సక్రం వ్యవసాయ బావులపై ఉన్న విద్యుత్ మోటర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఒక్కో మోటరు విలువ రూ.30 వేలు ఉంటుందని, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

మరిన్ని జిల్లా వార్తలు 8వ పేజీలో

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318996

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

FOR SALE

★Shop in Auto Nagar 45 Lakhs (Rs. 9000/- Getting Rent), House in Kasibugga 45 Lakhs (Rs. 6,200/- Getting Rent). Cont: 9492199961.
NTW-314865

★3 Floor building for sale. With clear title on Karimnagar Highway, 3500 Sft. Built-in Area 202 Sq.fts, Bheemaram, Hanamkonda. Cont. **Cell: 9989928919**
NTW-17198

SSC MEMO MISSING

★ I am **Chinthakula Akshayraj.** I lost my **10th SSC Memo** in house shifting near KNL Reddy Colony to Vijaypal Colony. **10th SSC Roll No: 2212102884** R/o 2-7-1388 Vijaypal Colony Road No. 3, subedari, Hanamkonda. If anyone know's please contact Cell: **7815894389.**
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

పెండింగ్ కేసులను పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 17: పెండింగ్‌లో ఉన్న కేసులను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సీఐలు, ఎస్సైలతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రకాల కేసుల వివరాలు తెలుసుకొని వాటిపై దర్యాప్తు చేసే విధానం సలహాలు, సూచనలు చేశారు. సైబర్